APTEL /25/A2478

# క్రైమ్ కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 59 గుంటూరు, ఆదివారం 09- 11 - 2025 పేజిలు : 4 వెల. 2 /-

రిపోర్టర్లు కావలెను

క్రైమ్ కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు


కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349

## ఏకంగా 48 మంది ఎమ్మెల్యేలకు నోటీసులు

# చంద్రబాబు కీలక నిర్ణయం



**అమరావతి, నవంబర్ 08 (క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్టీ వ్యవహారాలపై దృష్టి సారించారు. గత కొన్ని రోజులుగా పాలనా వ్యవహారాలు, రాష్ట్రానికి పెట్టుబడులు రాబట్టంపై దృష్టి సారించిన చంద్రబాబు.. ఇప్పుడు తెలుగుదేశం పార్టీ విషయాలపై ఫోకస్ పెట్టారు. సీఎంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత.. వీలు కుదిరినప్పుడల్లా ప్రతి శనివారం టీడీపీ కేంద్ర కార్యాలయానికి వెళ్తున్నారు చంద్రబాబు. ఈ క్రమంలోనే ఇవాళ (శనివారం) పార్టీ కార్యాలయ సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కొంతమంది ఎమ్మెల్యేలు ప్రభుత్వ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం లేదనే సంగతి చంద్రబాబు దృష్టికి వచ్చింది.

ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఏపీ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అధికారంలోకి వచ్చిన వెంటనే చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం.. పింఛన్ నాలుగు వేలకు పెంచి ఇచ్చారు. ఏప్రిల్ నెల నుంచి ఈ నిర్ణయాన్ని అమలు చేశారు. అలాగే ప్రతి నెలా ఒకటో తేదీన సీఎం చంద్రబాబు నాయుడు స్వయంగా జిల్లాల్లో పర్యటించి.. పింఛన్లు పంపిణీ చేస్తున్నారు. అలాగే మిగతా మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాలని స్పష్టం చేశారు.

అయితే కొంతమంది ఎమ్మెల్యేలు ఈ విషయంలో కాస్త ఉదాసీనంగా వ్యవహరించినట్లు చంద్రబాబుకు సమాచారం అందింది. ఈ నేపథ్యంలో శనివారం రోజున పార్టీ కార్యాలయ సిబ్బందితో జరిగిన సమావేశంలో పింఛన్ల పంపిణీలో పాల్గొనని 48 మంది ఎమ్మెల్యేలకు నోటీసులు ఇవ్వాలని చంద్రబాబు.. పార్టీ వర్గాలను ఆదేశించారు. పింఛన్లతో పాటుగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీలో పాల్గొనని ఎమ్మెల్యేలకు నోటీసులు ఇవ్వాలని చంద్రబాబు ఆదేశించారు. వారి నుంచి వివరణ తీసుకున్న తర్వాత చర్యలకు సైతం వెనుకాడబోమని చంద్రబాబు హెచ్చరించినట్లు సమాచారం. ప్రతి ఎమ్మెల్యే, మంత్రి తప్పకుండా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాల్సిందేనని చంద్రబాబు తేల్చి చెప్పారు.

మరోవైపు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు, నేతలు గత కొన్ని రోజులుగా వివాదాల్లో నిలుస్తున్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా తిరువూరు నియోజకవర్గం పంచాయతీ రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. తిరువూరు టీడీపీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్.. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ మధ్య పరస్పర ఆరోపణలు రాజకీయంగా చర్చనీయాంశమయ్యాయి. దీంతో టీడీపీ అధిష్టానం ఇద్దరు నేతలను విడివిడిగా పిలిచి వివరణ తీసుకుంది. మరోవైపు పలువురు ఎమ్మెల్యేలు సైతం వివాదాల్లో చిక్కుకుంటూ ఉండటంతో చంద్రబాబు పార్టీపై ప్రత్యేక దృష్టి సారించినట్లు సమాచారం.

## బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ తరపున

# లోకేశ్ ప్రచారం



**నవంబర్ 08 (క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :** ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ బీహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ఎన్డీయే తరపున పాలుపంచుకునేందుకు శనివారం పాట్నా చేరుకున్నారు. టీడీపీ ఎంపీలతో కలిసి వచ్చిన ఆయనకు స్థానిక బీజేపీ నేతలు ఘన స్వాగతం పలికారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన బీహార్ పారిశ్రామికవేత్తలు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులతో సమావేశం కానున్నారు.బీహార్‌లో మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు రెండు దశల్లో ఎన్నికలు జరుగుతున్నాయి. ఇప్పటికే నవంబర్ 6న తొలి దశ పోలింగ్ ముగిసింది. రెండో దశలో 122 స్థానాలకు నవంబర్ 11న పోలింగ్ జరగనుంది. నవంబర్ 9 సాయంత్రంతో ప్రచారం ముగియనున్న నేపథ్యంలో, చివరి రెండు రోజులు లోకేశ్ ఎన్డీఏ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తారు. శనివారం సాయంత్రం రెండు కీలక సమావేశాల్లో పాల్గొని, ఆదివారం పాట్నాలో జరిగే బహిరంగ సభలో ప్రసంగిస్తారు.బీహార్ యువత ఎదుర్కొంటున్న వలసల సమస్యను, నిరుద్యోగాన్ని ప్రధానంగా ప్రస్తావించాలని ఎన్డీఏ నాయకత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో, ఆంధ్రప్రదేశ్‌కు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రిగా గూగుల్ డేటా సెంటర్ వంటి భారీ ప్రాజెక్టులను

2లో

# చెట్టు నరికితే తాట తీస్తా..




**అమరావతి, నవంబర్ 08 (క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :** శేషాచలం అడవులు. తూర్పు కనుమల్లో అంతర్భాగం. అరుదైన వృక్ష సంపదకు నిలయం. దాదాపు లక్ష 25 వేల హెక్టార్లలో విస్తరించిన అటవీ ప్రాంతంలో ఎర్రచందనం విస్తారంగా ఉంది. శేషాచలంలోని తిరుమల గిరుల్లో మాత్రమే లభించే ఖరీదైన మేలురకం ఎర్రచందనం ఇప్పుడు కనుమరుగైపోయితోంది. అరుదైన వృక్ష సంపద ఎర్రచందనం విస్తారంగా ఉన్న కొండల్లో పచ్చదనాన్ని జీవవైవిద్యాన్ని పరిరక్షించే పనిలో పడ్డ ఏపీ సర్కార్ ఎర్రచందనం స్మగ్గింగ్ పై ఫోకస్ చేసింది. విలువైన సంపద ఖాళీ అవుతోందని గుర్తించిన అటవీ శాఖ ఎర్రచందనం స్మగ్లింగ్ కు చెక్ పెట్టేందుకు పక్కా ప్లాన్ చేస్తోంది.ఇప్పటికే పట్టుబడ్డ ఎర్రచందనమును అమ్మి ఖజానా నింపుకోవడంతోపాటు మరోవైపు విశేషాలు ఉన్న ఎర్రచందనం సంపదను కాపాడుకునేందుకు ఏపీ సర్కార్ ప్రయత్నిస్తోంది.గత 10 ఏళ్లుగా కేంద్ర ప్రభుత్వ అనుమతితో ఎర్రచందనంను గ్లోబల్ టెండర్లు నిర్వహిస్తూ అమ్మకాలను కొనసాగిస్తోంది. ఇందులో భాగంగానే తిరుపతిలోని ఎర్రచందనం గోదాముల్లో సుమారు 5,376 మెట్రిక్ టన్నుల రెడ్ శాండిల్ నిల్వ ఉండగా 2025 ఫిబ్రవరి నుంచి పలు విడతల్లో వేలం ద్వారా విక్రయించే ప్రక్రియను ప్రభుత్వం చేపట్టింది. మొదటి విడతలో 906 మెట్రిక్ టన్నులను అమ్మకానికి పెట్టిన ప్రభుత్వం ఏ,బీ,సీ గ్రేడ్ లలో రెడ్ శాండిల్ అమ్మకాలు చేస్తోంది. అంతర్జాతీయ స్థాయిలో రెడ్ శాండిల్ కు ఉన్న డిమాండును పరిగణలోకి తీసుకొని ఎంఎస్ టీసీ ద్వారా ఎర్రచందనం టెండర్ల ప్రక్రియ కొనసాగిస్తోంది. గ్లోబల్ టెండర్ల లో విదేశీ ట్రేడింగ్ కంపెనీలు పాల్గొంటున్నా ఫారెస్ట్ డిపార్ట్మెంట్ కోడ్ చేసిన ధరకు కొనుగోలు చేసేందుకు ట్రేడర్లు ఆసక్తి చూపని పరిస్థితి నెలకొంది. దీంతో ఎర్రచందనం స్మగ్లింగ్ ఆగకపోగా అటవీ శాఖ గోదాముల్లో భారీగా ఎర్రచందనం నిల్వలు పేరుకుపోతున్నాయి. ఈ నేపథ్యంలోనే రూ.3 వేల కోట్ల మేర ఆదాయం అంచనాతో టెండర్ల ప్రక్రియను ప్రభుత్వం కొనసాగిస్తోంది. ఇప్పటికే 11,806 మెట్రిక్ టన్నుల ఎర్రచందనం ఎక్స్ పోర్టు కు అనుమతించింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ అనుమతితో టెండర్ల ప్రక్రియను ప్రభుత్వం కొనసాగిస్తోంది.

పదేళ్ల క్రితం ఏ గ్రేడ్ ఎర్రచందనం మెట్రిక్ టన్ను ధర రూ.52 లక్షలు, బీ గ్రేడ్ ధర రూ.38 లక్షలు, సీ గ్రేడ్ ధర రూ. 21 లక్షలు ఉండగా.. ఎర్రచందనం పై ఫోకస్ పెట్టిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎర్రచందనం

2లో

## అరెస్ట్ తప్పదా..?

శ్రీకాకుళం, నవంబర్ 8: వైసీసీ కీలక నాయకుడు, మాజీ మంత్రి సీదిరి అప్పలరాజుకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. పలాసలోని అప్పలరాజు నివాసంలో ఆయనకు నోటీసులు అందించారు పోలీసులు. మరి ఇంతకీ ఆయనకు నోటీసులు ఎందుకు ఇచ్చారు.. అసలు ఆయన ఏం చేశారు.. పూర్తి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.వైసీపీ ప్రభుత్వ హయాంలో నాడు విపక్ష నాయకుడిగా ఉన్న చంద్రబాబు నాయుడిపై అప్పటి మంత్రి సీదిరి అప్పలరాజు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో అప్పల రాజుపై టీడీపీ కార్యకర్త బూర్ల విజయ కృష్ణం రాజు పోలీసులకు ఫిర్యాదు చేశారు. చంద్రబాబుపై అప్పలరాజు అనుచిత వ్యాఖ్యలు చేశారని, ఆయనపై చర్యలు తీసుకోవాలంటూ 2024లోనే పోలీసులకు కంప్లైంట్ ఇచ్చారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన పోలీసులు.. సీదిరి అప్పలరాజుకు నోటీసులు ఇచ్చారు.నోటీసులకు స్పందించిన అప్ప లరాజు.. పోలీసుల విచారణకు హాజ రయ్యారు. కాశీబుగ్గ పోలీస్ స్టేషన్‌లో ఆయన్ను పోలీసులు విచా రిస్తున్నారు. మరి ఈ కేసులో అప్పల రాజును విచారించి వదిలేస్తారా? లేక అరెస్ట్ చేస్తారా? అనేది ఆసక్తిక రంగా మారింది.



## ఎర్రచందనం స్మగ్లర్లపై ఉక్కుపాదం మోపుతామన్న పవన్ కల్యాణ్



**అమరావతి, నవంబర్ 08 (క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :** ఆంధ్రప్రదేశ్‌లో ఎర్రచందనం స్మగ్లర్లపై ఉక్కుపాదం మోపుతామని, ఈ వ్యవహారంలో ఇప్పటికే నలుగురు కింగ్‌పిన్‌లను గుర్తించామని అటవీశాఖ మంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. శనివారం తిరుపతి జిల్లాలో పర్యటించిన ఆయన, మామండూరు అటవీ ప్రాంతంతో పాటు మంగళంలోని ఎర్రచందనం గోదామును పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్‌లో అటవీ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించి మీడియాతో మాట్లాడారు.ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ ఎర్రచందనం చెట్టుకు గొప్ప ఆధ్యాత్మిక చరిత్ర ఉంది. ఇది సాక్షాత్తు వేంకటేశ్వరస్వామి గాయం నుంచి పుట్టిందని పురాణాలు చెబుతున్నాయి. అలాంటి పవిత్రమైన సంపదను కొందరు అక్రమంగా తరలిస్తున్నారు. శేషాచలం అడవుల్లో స్మగ్లర్లు దాదాపు 2 లక్షల చెట్లను నరికి ఉంటారని అధికారులు అంచనా వేస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. స్మగ్లింగ్‌ను అరికట్టేందుకు ఇప్పటికే ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేశామని, జిల్లాల ఎస్పీలతో సమీక్ష నిర్వహించామని తెలిపారు.ఎర్రచందనం అక్రమ రవాణాను పూర్తిగా కట్టడి చేసేందుకు కర్ణాటక ప్రభుత్వంతో ఒప్పందం చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నామని, ఈ విషయంపై సీఎం సిద్దరామయ్యను కోరినట్లు పవన్ కల్యాణ్ వెల్లడించారు. ఇప్పటికే నలుగురు ప్రధాన స్మగ్లర్లను గుర్తించాం. వారిని పట్టుకునేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఒకసారి ఆపరేషన్ మొదలుపెడితే వెనుదిరిగే ప్రసక్తే ఉండదు. 'ఆపరేషన్ కగార్'ను అమలు చేస్తున్న ఈ దేశంలో స్మగ్లర్ల ఆట కట్టించడం పెద్ద కష్టం కాదు" అని ఆయన స్పష్టం చేశారు.స్మగ్లర్లు స్వచ్ఛందంగా ఈ అక్రమ కార్యకలాపాలను ఆపకపోతే అటవీ చట్టం ప్రకారం వారి ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని పవన్ కల్యాణ్ హెచ్చరించారు. పర్యావరణాన్ని ధ్వంసం చేస్తే చూస్తూ ఊరుకోబోమని, ఈ అక్రమ నరికివేతలో స్థానిక ప్రజలు, తమిళనాడు కూలీలు భాగస్వాములు కావొద్దని విజ్ఞప్తి చేశారు. ఎర్రచందనాన్ని కాపాడే బాధ్యత వేంకటేశ్వరస్వామి భక్తులపై కూడా ఉందని ఆయన గుర్తుచేశారు.

## జగన్ హయాంలో సహకార, వ్యవసాయ పరపతి సంఘాల్లో అవినీతికి పాల్పడ్డారు



**రాజమండ్రి, నవంబర్ 08 (క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :** మొంథా తుఫాను వల్ల సంభవించిన పంట నష్టాన్ని నమోదు చేశామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ప్రతీ గ్రామానికి వెళ్లి పంట నష్టం తెలుసుకున్నామని వెల్లడించారు. వరికి హెక్టార్‌కు రూ. 17 వేల పరిహారం

2లో

### బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ తరపున

# లోకేశ్ ప్రచారం

ఆకర్షించడంలో లోకేశ్ చూపిన చొరవను ఎన్డీఏ ప్రత్యేకంగా పరిగణించింది. ఆయన అనుభవాన్ని బీహార్ యువతకు వివరిస్తే, ఉద్యోగాల కల్పనపై ఎన్డీఏ ఇస్తున్న హామీలకు విశ్వసనీయత పెరుగుతుందని భావిస్తోంది.సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లకు ఉత్తరాదిలో మంచి గుర్తింపు ఉన్నప్పటికీ, యువతకు ఉద్యోగాల కల్పన అంశంపై లోకేశ్ ద్వారా ప్రచారం చేయిస్తేనే ఎక్కువ ప్రభావం ఉంటుందని ఎన్డీఏ నేతలు భావించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పడితే బీహార్ అభివృద్ధి పథంలో పయనిస్తుందని, స్కిల్స్ సెన్సస్ ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని లోకేశ్ తన ప్రచారంలో వివరించనున్నారు. ఆయన ప్రచారంతో యువత మద్దతు కూడగట్టవచ్చని ఎన్డీఏ కూటమి విశ్వాసంతో ఉంది.

# చెట్టు నరికితే తాట తీస్తా..

స్మగ్లింగ్ ను నిరోధించడం తోపాటు, పరిరక్షణకు చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగానే తిరుపతి కలెక్టరేట్‌లో సమీక్ష నిర్వహించారు. అటవీ శాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్నాక ఎర్ర చందనంపై స్పెషల్ ఫోకస్ పెట్టానన్న డిప్యూటీ సీఎం పవన్ 2019 నుంచి 2024 మధ్య కాలంలో భారీగా ఎర్ర చందనం స్మగ్లింగ్ జరిగిందని అభిప్రాయ పడ్డారు. అటవీ శాఖ సమర్పించిన నివేదికపై చర్చించిన పవన్ కళ్యాణ్ ఈ మేరకు దిశా నిర్దేశం చేశారు.కింగ్ పిన్స్‌కు పవన్ వార్నింగ్

ఏపీ నుంచి తరలిపోయిన ఎర్రచందనం కర్ణాటకలో పట్టుబడిందన్నారు. పట్టుబడ్డ ఎర్రచందనంను అమ్మి కర్ణాటక సర్కారు రూ.140 కోట్ల సొమ్ము చేసుకుందన్నారు పవన్ కళ్యాణ్. అప్పుడున్న మంత్రులు ఎవరూ బాధ్యతలు తీసుకోలేదన్న పవన్.. ఇప్పుడు 5 జిల్లాల ఎస్పీలకు, అటవీ శాఖ అధికారులకు టాస్క్ ఇచ్చారు. ఎవరి ఊహలకు అందనంత సొత్తు ఎర్ర చందనం ద్వారా దోచుకున్నారన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసిన ఆయన.. శేషాచలంలో ఇప్పుడు పెద్ద పెద్ద ఎర్రచందనం చెట్లు లేకుండా పోయాయన్నారు. ఎర్రచందనం విషయంలో మనకు ఇతర రాష్ట్రాలకు మధ్య సమన్వయం కావాలన్నారు. అన్ని రాష్ట్రాల మధ్య ఏపీకి ఒప్పందం ఉండాలని, ఎక్కడ రెడ్ శాండిల్ దొరికినా అది మనకు చెందేలా ఒప్పందం జరిగిందన్నారు పవన్ కళ్యాణ్. ఉమ్మడి కడప జిల్లాలో స్మగ్లింగ్ విపరీతంగా జరుగుతోందన్న అభిప్రాయానికి వచ్చిన అటవీశాఖ ఇప్పటికే ఎర్రచందనం స్మగ్లింగ్ కు పాల్పడుతున్న నలుగురు కింగ్ పిన్ లను గుర్తించింది. కింగ్ పిన్స్ ను త్వరలో పట్టుకుంటామని ప్రకటించిన పవన్ కళ్యాణ్ వారికి మాస్ వార్నింగ్ ఇచ్చారు. ఈ మెరకు కార్యాచరణ రూపొందించినట్లు స్పష్టం చేశారు. ఎర్ర చందనం చెట్లు నరికే వృత్తిలోకి ఎవ్వరు వెళ్ళకండన్నారు. తమిళనాడు వాళ్లకు కూడా ఇదే చెబుతున్నానన్నారు. ఎవరైనా స్మగ్లింగ్ జోలికి వెళితే తాట తీస్తానన్న వార్నింగ్ ఇచ్చారు. మహారాష్ట్ర నిర్వహించిన ఆపరేషన్ కగర్ లాంటి ఆపరేషన్ తప్పదన్నారు.

## జగన్ హయాంలో సహకార, వ్యవసాయ పరపతి సంఘాల్లో అవినీతికి పాల్పడ్డారు

వైసీపీ తగ్గించిందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వంలో వరిపంటకు నష్టం రూ. 25 వేలు ఇస్తున్నామని స్పష్టం చేశారు. ఇవాళ(శనివారం) రాజమండ్రిలో మంత్రి అచ్చెన్నాయుడు పర్యటించారు. ఈ సందర్భంగా అధికారులతో మొంథా తుఫాను పంట నష్టానికి సంబంధించిన విషయాలపై మంత్రి ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు. అరటిపంటకు రూ. 35 వేలు నష్టపరిహారం ఇస్తున్నామని తెలిపారు. మొంథా తుఫాను వల్ల నష్టపోయిన ప్రతీ రైతుకు పరిహారం అందజేస్తామని భరోసా కల్పించారు. తడిసిన, రంగు మారిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని ఆదేశాలు ఇచ్చామని అన్నారు. వైసీపీ హయాంలో రైతులకు ఇవ్వాల్సిన ధాన్యం కొనుగోలు రూ.1600 కోట్లు బకాయి పెట్టారని ఆరోపించారు అచ్చెన్నాయుడు.తమ ప్రభుత్వంలో సహకార, వ్యవసాయ పరపతి సంఘాలను మరింత బలోపేతం చేస్తామని అన్నారు. జగన్ హయాంలో పరపతి సంఘాలు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయని విమర్శించారు. సహకార, వ్యవసాయ పరపతి సంఘాల్లో అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. సహకార, వ్యవసాయ పరపతి సంఘాలపై వైసీపీ పాలనలో జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలని ఏపీ శాసన సభలో ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

### కోటి సంతకాల భాగంగా నవంబర్ 12న జరిగే నియోజకవర్గ స్థాయి ర్యాలీల ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరణ.



క్రైం కౌంటర్ న్యూస్ మాచర్ల. ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల ప్రజా ఉద్యమంలో భాగంగా నవంబర్ 12న జరిగే నియోజకవర్గ స్థాయి ర్యాలీల ప్రచార పోస్టర్‌ను పల్నాడు జిల్లా పార్టీ అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆవిష్కరించారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ ఉద్యమం కొనసాగుతోందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో వైకాపా నేతలు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఒరిజినల్ డాక్యుమెంట్స్ మా వద్దంటే సరిపూడి రామారావుది పొలం ఎట్లా అయిద్ది

క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ : పెదకూరపాడు మండలంలోని జలాలపురం గ్రామానికి చెందిన రైతు పువ్వాడ సాంబశివరావు ఆయన సతీమణి ధాత్రి దేవి జలాల పురంలో సరిపూడి రామారావు పొలం ఆక్రమణ అనే పేపర్లో వచ్చిన కథనాలపై స్పందించారు . వాస్తవంగా పొలానికి సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్స్ పేపర్స్ మా వద్ద ఉంటే సరిపూడి రామారావుది పొలం ఎట్లా అయిద్దని ఎవరు ఆక్రమించుకుంటున్నారని శనివారం ఓపెన్ ఛాలెంజ్ చేశారు పువ్వాడ సాంబశివరావు దంపతులు . ఆ పొలం గురించి మమ్మల్ని సరిపూడి రామారావు గత ఐదు సంవత్సరాలుగా మాది అంటూ నానా యాతనాలకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు సంబంధిత అధికారులు శాఖపరమైన చర్యలు తీసుకోవాల్సిందని పువ్వాడ సాంబశివరావు దంపతులు కోరారు . గతంలో వైసిపి పార్టీలో మాజీ ఎమ్మెల్యే శంకర్రావు పక్కన సరిపూడి రామారావు చేరి మమ్మల్ని నాన యాతనాలకు గురి చేశారని అన్నారు ప్రస్తుత ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ దృష్టికి విషయం తీసుకెళ్లగా వాస్తవానికి తెలుసుకున్న ఆయన మాకు మంచి చేస్తుండడంతో మాపై ఇంకా కక్ష కట్టి చంపుతానని బెదిరిస్తున్నాడని పువ్వాడ సాంబశివరావు దంపతులు అన్నారు పువ్వాడ సాంబశివరావు వాస్తవంగా హార్ట్ ఎటాక్ పేషెంట్ అస్తమానం ఇదే విషయంలో గొడవలతో ఆయన ఏ స్థితికి



చేరుకుంటారో అని ఆయన సతీమణి భయం వ్యక్తపరుస్తున్నారు

## ధర్మవరం గ్రామంలో తెలుగు రాష్ట్రస్థాయిలో జరిగిన పాటల పోటీల్లో గెలు పొందిన వారికి బహుమతులు.



క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి,పులిమెల మాణిక్యం. దుర్గి మండలం, ధర్మవరం గ్రామంలో శ్రీ హరిహర బాలనాగేంద్ర స్వామి వారి 35వ వార్షిక మహోత్సవాలు సందర్భంగా శుక్రవారం రాత్రి సినిమా పాటలు పద్యాలు ఏక పాత్ర భినయా పోటీలు కోలాహలంగా నిర్వహించారు.తెలుగు రాష్ట్రాల స్థాయిలో జరిగిన ఈ పోటీలలో ముందుగా సినిమా పాటలు పోటి జరగ ఎమ్మెస్.శివబాబు ప్రథమ బహుమతిని కైవాసం చేసుకున్నారు. జి.రాజ్ కుమార్ రెండవ బహుమతిని,కే.సుగుణ మూడో బహుమతిని, సాధించారు.పాటల పోటీకి డాక్టర్ కమలహాసన్ రావు న్యాయ నిక్లతగా వ్యవహరించారు. పౌరాణిక పద్యగాన పోటీలలో కె.నాగేశ్వరరావు(చీరాల )ప్రథమ బహుమతిని గెలుచుకొనగా నీలం వెంకటేశ్వర్లు(పెదపాలెం) రెండో బహుమతిని, ఉప్పలపాటి అంజిరెడ్డి, మూడో బహుమతిని దక్కించుకున్నారు.ఏక పాత్రాభినయ పోటీలలో ఎం,అర్జున్ రావు(హైదరాబాద్) ప్రథమ బహుమతిని, అంజిరెడ్డి( బలిజేపల్లి) మూడో బహుమతిని సాధించారు.ఈ రెండు పోటీలకు ఈ రెండు పోటీలకు న్యాయ నిర్నితగా అచ్చుల సుబ్బారావు,డాక్టర్ అబ్దుల్లా రజాక్, వ్యవహరించారు. నిర్వాహ కమిటీ సభ్యులు కొత్త వెంకటేశ్వర్లు,కురాకుల రామారావు,చమట శ్రీనివాసరావు, కర్పూరపు హనుమంతరావు పరిరక్షించారు.

## ఘనంగా మాజీ ఎంపీటీసీ ముంతాజ్ జన్మదిన వేడుకలు





క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు న్యూస్ : పెదకూరపాడు టిడిపి మాజీ ఎంపీటీసీ సభ్యురాలు, పల్నాడు జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి, షేక్ ముంతాజ్ పుట్టినరోజు వేడుకలు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సమక్షంలో శనివారం ఘనంగా నిర్వహించారు. బర్త్ డే కేకును ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ముంతాజ్ కు తినిపించారు. లేడీ డైనమిక్ లీడర్ ముంతాజ్ అని అన్నారు. పార్టీ కార్యక్రమాలు ఎక్కడ జరిగినా రాత్రి అయినా పగలైనా తప్పనిసరిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసే నాయకురాలు ముంతాజ్ అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా తనకంటూ ఓ ప్రత్యేక స్థానం సంపాదించుకొని పార్టీ కోసం అహర్నిశలు పనిచేస్తుందని పలువురు నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల టిడిపి పార్టీ అధ్యక్షులు మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

# ఆక్వాపై తుఫాన్ దెబ్బ! బూర్జపాడులో రొయ్యల చెరువు

ఇచ్ఛాపురం, నవంబరు 8 మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా ఉంది అక్వా రైతుల పరిస్థితి. ఒకవైపు సుంకాల బెడద.. మరోవైపు మొంథా తుఫాన్ మిగిల్చిన నష్టంతో వారు విలవిల్లాడుతున్నారు. ఇటీవల తుఫాన్ ప్రభావంతో చేపల చెరువుల్లోకి వర్షపునీరు చేరింది. దీంతో ఉప్పునీటి శాతం తగ్గి రొయ్యలు, చేపల ఎదుగుదల లేకుండా పోతోంది. తమకు మరింత నష్టం వాటిల్లుతోందని ఆక్వా రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

జిల్లాలో 11 తీర మండలాల్లో 4 వేల హెక్టార్లలో ఆక్వా సాగవుతోంది. 1500 మంది చేపల చెరువులను నిర్వహిస్తున్నారు. వాటిలో 10వేల మంది వరకూ పని చేస్తున్నారు. ప్రధానంగా జిల్లాలో రణస్థలం, ఎచ్చెర్ల, గార, సంతబొమ్మాళి, సోంపేట, ఇచ్ఛాపురం, వజ్రపుకొత్తూరు, పోలాకి మండలాల్లో ఆక్వాలో భాగంగా చేపల చెరువులు సాగు చేస్తున్నారు. ఇచ్ఛాపురం మండలానికి సంబంధించి బూర్జపాడు పంచాయతీ పరిధిలోని డొంకూరు, శివకృష్ణాపురం, చిన్న లక్ష్మీపురం, పెద్దలక్ష్మీపురం గ్రామాల్లో దాదాపు 100 ఎకరాల్లో చేపల చెరువులు ఉన్నాయి. జిల్లాలో ఏడాదికి రూ.200 కోట్ల క్రయ విక్రయాలు జరుగుతుంటాయి. ప్రధానంగా విదేశీ ఎగుమతికి అవకాశం ఉండే రొయ్యలు సాగు చేస్తుంటారు. దేశీయంగా కూడా మన జిల్లాలో సాగుచేసే చేపలకు మార్కెట్ ఉంది. కానీ అమెరికాలో ట్రంప్ సుంకాల బెడద వెంటాడుతోంది. మరోవైపు ఇటీవల మొంథా తుఫాన్ తీవ్రత తీర ప్రాంతాలపై పడింది. ఫలితంగా ఆక్వా రంగం దెబ్బతింది. వర్షాలకు చెరువుల్లో నీరు చేరి ఉప్పునీటి శాతం తగ్గిపోయింది. ఆపై చలి పెరిగి.. పగటి ఉష్ణోగ్రతలు సైతం తగ్గుముఖం పట్టాయి. చెరువుల్లో చేప పిల్లలు ఒత్తిడికి గురై మేత తీసుకోవడం లేదు. నిరంతరాయంగా ఏరియేటర్లు తిప్పుతున్నామని ఆక్వా రైతులు చెబుతున్నారు. ఇటీవల భారీ వర్షాలకు రొయ్యలు తెగుళ్లబారిన పడ్డాయని, వాతావరణ మార్పులకు తట్టుకోలేక సగానికిపైగా చనిపోతున్నాయని పేర్కొంటున్నారు. వ్యాధుల కారణంగా 15 నుంచి 20 గ్రాముల మధ్యలోనే రొయ్య ఎదుగుదల ఆగిపోతోంది. సాధారణంగా ఎకరా ఆక్వా సాగుకు రూ.4 లక్షలు ఖర్చవుతోంది. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో పెట్టుబడులు రాకపోగా



నష్టాలు మిగులుతున్నాయని రైతులు వాపోతున్నారు. అమెరికాలో సుంకాల సాకు చూపి రొయ్యలు, చేపలను వ్యాపారులు తక్కువ ధరకు అడుగుతున్నారని పేర్కొంటున్నారు.వైసీపీ హయాంలో ఆక్వారంగం పూర్తిగా నీరసించింది. జగన్ సర్కారు కనీస ప్రోత్సహ చర్యలు చేపట్టలేదు. కూటమి ప్రభుత్వం ప్రోత్సహించేందుకు చాలారకాల మినహాయింపులు ఇచ్చింది. ఎటువంటి నిబంధనలు విధించకుండా చెరువులు సాగుచేసే వారికి రాయితీ విద్యుత్ అందించాలని నిర్ణయించింది. రూ.1.50కే యూనిట్ విద్యుత్‌ను అందించాలని సీఎం చంద్రబాబు ఆదేశాలిచ్చారు. దీంతో జిల్లాలో చేపల చెరువులు పెరిగాయి. కానీ ఇంతలోనే అమెరికా పన్నులు, మొంథా తుఫాను ఆక్వా రైతులను దెబ్బతీసింది. తుఫాన్‌తో నష్టంమొంథా తుఫాన్ మా బతుకులను దెబ్బతీసింది. వాతావరణ పరిస్థితులు అనుకూలించక చేపలకు ఎదుగుదల లేకుండా పోయింది. వైసీపీ పాలనలో గడ్డు పరిస్థితులను ఎదుర్కొన్నాం. కూటమి ప్రభుత్వం విద్యుత్ రాయితీ ప్రకటించింది. ఆహార ఉత్పత్తులకు ప్రోత్సాహం అందించాలని నిర్ణయించింది. దీంతో భవిష్యత్ బాగుంటుందని ఆశించాం. కానీ ఇప్పుడు చేపలకు తెగుళ్లు దెబ్బ తీస్తున్నాయి.

# అమరావతిలో ప్రజా దర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్





క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ : అమరావతి మండల కేంద్రంలో ప్రజా దర్బార్ ను నిర్వహించిన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఎమ్మెల్యే నిర్వహించిన ప్రజా దర్బార్ కు పెద్ద ఎత్తున తరలి వచ్చి తమ సమస్యలను వివరించిన ప్రజలు.ప్రతి ఒక్కరిని కలిసి సమస్యలు విని తక్షణమే పరిష్కరించేలా అధికారులకు ఆదేశించిన ఎమ్మెల్యే.ప్రతి ఒక్క అర్జిని ఆన్లైన్ చేసి పరిష్కారం అయిన తర్వాత సమాచారం ఇవ్వాలని సూచించిన ఎమ్మెల్యే. ప్రతి ఒక్క అధికారి బాధితుల సమస్యను తీర్చి జవాబుదారితనంతో పని చేయాలన్న ఎమ్మెల్యే.ఎవరికి అలాంటి సమస్య వచ్చినా నేరుగా తమని సంప్రదిస్తే సమస్యను పరిష్కరించేలా కృషి చేస్తామన్న ఎమ్మెల్యే కార్యక్రమంలో 75 తాళ్లూరు సొసైటీ చైర్ పర్సన్ ఏటుకూరి రత్నకుమార్, జానీ, నందిగాం ఆశీర్వాదం, ఎడ్లూరి దానియేలు, మల్లాది విష్ణు, ఎంపీడీవో పార్వతి, ఎమ్మార్వో డానియల్, అన్ని మండల పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ అధికారులు మరియు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముత్తాత పాలెంలో పలు కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే





క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ : అమరావతి మండలం ముత్తాయిపాలెం గ్రామ నాయకులు మోదేపల్లి శ్రీనివాసరావు పెద్దకర్మ కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అనంతరం చిరుమామిళ్ల జానకిరామయ్య అమ్మమ్మ అనారోగ్యానికి గురికాగా వారిని పరామర్శించిన పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## డాక్టర్ గజ్జల మానవత్వానికి మెచ్చుకోవాలి




క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా : యామర్తి శ్రీను కి నివాళులర్పించిన సమన్వయకర్త డాక్టర్ గజ్జల రాజుపాలెం మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన యామర్తి శ్రీను గుండెపోటుకు గురై పరమపదించారు. గజ్జల మరియల్ గ్రౌండ్స్ కి వెళ్లి పరామర్శించారు సత్తెనపల్లి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి ఉప్పలపాడు గ్రామానికి వెళ్లి శ్రీను భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

# బాలియాత్రను జయప్రదం చేయండి

జలుమూరు, నవంబరు 8: 'శ్రీముఖలింగేశ్వరాలయంలో ఆదివారం నిర్వహించనున్న బాలియాత్ర తెప్పోత్సవాన్ని విజయవం తం చేయాలి. అన్ని శాఖల అధికారులు సమన్వ యంతో పనిచేయాల'ని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, బాలియాత్ర కమిటీ సభ్యులతో కలిసి వంశధార నది తీరప్రాంతం, తీర్థఘట్టాల రేవులు, ఆలయ పరిసరాలను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. 'శ్రీముఖలింగేశ్వరాలయం నుంచి వంశధార నదికి వెళ్లే మార్గంలో ఉన్న హంసతీర్థం రేవు లోతు హెచ్చుగా ఉన్నందున తెప్పలు విడిచిపెట్టేందుకు వీల్లేదు. పండా వీధి నుంచి వంశధార నదికి వెళ్లే మార్గంలో ఉన్న సూర్యతీర్థం రేవు తెప్పలు విడిచిపెట్టడానికి అనువుగా ఉంది. భక్తులకు ఎటువంటి ఇబ్బంది లు లేకుండా ఈ రేవు వద్దే తెప్పోత్సవానికి కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేయాలి. సూర్య తీర్థానికి వెళ్లే మార్గాన్ని చదును చేయించి శుభ్రం చేయాలి. మార్గానికి ఇరువైపులా విద్యుత్ దీపా లు అలంకరించాలి. సీసీ కెమెరాలు అమర్చాలి. వంశధార నదికి వెళ్లే భక్తులకు, తిరిగి వచ్చే భక్తులకు వేర్వేరు మార్గాలు ఏర్పాటు చేయాలి. ఆలయ ప్రాంగణంలో పటిష్టమైన బారికేడ్లు ఉండాలి. నీడ, తాగునీటి సౌకర్యం కల్పించాల'ని ఆదేశించారు. కార్యక్రమంలో కళింగ కార్పొరేషన్ చైర్మన్ రోణంకి కృష్ణంనాయుడు, కళింగ జేఏసీ కన్వీనర్ బొడ్డేపల్లి శ్రీరామచంద్రమూర్తి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తర్ర బలరాం, అర్చకులు ఎస్.వి.చలం, శ్రీకాకుళం ఆర్డీవో కె.సాయిప్రత్యూష, తహసీల్దారు జె.రామారావు, డిప్యూటీ ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, ఎంపీటీసీ కె.హరిప్రసాద్, సర్పంచ్ టి.సతీష్‌కుమార్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# డిండి ప్రాజెక్ట్‌కి పర్యాటకుల వరం: సందడి గరిష్టం"




రెండు నెలలుగా దుందుభీ నది గరిష్ట ప్రవాహంలో ఉండటంతో డిండి ప్రాజెక్టు వద్ద పర్యాటకుల సందడి కొనసాగుతోంది.765 జాతీయ రహదారి వద్ద ఉన్న డిండి ప్రాజెక్టు, శ్రీశైలం–హైదరాబాద్ మార్గంలో ఉన్నందున, సెలవుదినాల్లో పెద్ద ఎత్తున భక్తులు, పర్యాటకులు ఇక్కడి దుందుభీని చూడటానికి వస్తున్నారు. వారు అందమైన క????లను తమ మొబైల్ ఫోన్లలోకి ??ప్చర్ చేసుకుని, సెల్ఫీలతో ఆనం పొందుతున్నారు. ఈ దారి ద్వారా ప్రతిరోజూ వేలాది వాహనాలు రాకపోకలు చేస్తూ ప్రయాణిస్తాయి. తెలుగు రాష్ట్రాల పర్యాటకులే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా శ్రీశైలం వంతుకు వచ్చిన భక్తులు డిండి అందాలను ఆస్వాదిస్తున్నారు.చేపల ఫ్రై రసవత్తరంగా డిండి వద్ద ప్రత్యేక ఆకర్షణగా చేపల ఫ్రై నిలిచింది. కొంతమంది పర్యాటకులు ఈ ప్రాంతానికి ప్రత్యేకంగా చేపల కోసం వచ్చే సరికి, స్నేహితులు, బంధువులతో విందు చేసుకుంటారు. ప్రాజెక్ట్ సమీపంలో జాతీయ రహదారికి ఇరువైపులా చేపల ఫ్రై స్టాల్స్ ఏర్పాటు అయ్యాయి. గార్జునసాగర్ బ్యాక్ వాటర్‌లోని వైజాగ్ కాలనీని తిలకించేలా, డిండి అరుగుల ప్రాంతంలో స్నేహితులు, బంధువులు జలపాతాల సందర్శనను ఆస్వాదిస్తూ, చేపల ఫ్రైతో విందు, వినోదం చేస్తారు.

# వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

చాగలమర్రి, నవంబరు 8 ప్రభుత్వ ఉన్నత పాఠశా లలో చదివే పది విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా హెచ ఎంలు, ఉపాధ్యాయులు కృషి చేయాలి నంద్యాల డిప్యూటీ డీఈవో శంకరప్రసాద్ అన్నారు. శనివారం చాగలమర్రి బాలికోన్నత పాఠశా లను ఆయన తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు. ఉపాధ్యా యిను లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సమ్మె టివ్ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాలన్నారు. హెచఎం శివలక్ష్మీ, ఎంఈవోలు అనూరాధ, న్యామతుల్ల, వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు.

## కంబాల దంపతుల ఆధ్వర్యంలో లోక కళ్యాణార్థం ఘనంగా లక్ష్మి గణపతి హెూమం.





గోకవరం నవంబర్ 08 క్రైమ్ కౌంటర్ ప్రతినిధి సంకష్టహర చతుర్థి పర్వదినం సందర్భంగా గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు, శ్రీమతి పద్మావతి దేవి గంగారత్నం దంపతులచే, అర్చకులు డాక్టర్ వల్లూరి జగన్నాధరావు శర్మ లక్ష్మీ గణపతి హెూమాన్ని, శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రజలందరూ ఎల్లప్పుడూ సుఖ, సంతోషాలతో జీవించాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ఏటా పాడి పంటలు బాగా పండాలని, అన్నదాతలు, వ్యాపారస్తులు, కార్మికులు, కర్షకులు, అన్ని రంగాల వారు, ఆయురారోగ్యాలతో ఉండాలనే సంకల్పంతో ప్రతి నెల లోక కళ్యాణార్థం లక్ష్మి గణపతి హెూమం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, కంబాల శ్రీనివాసరావు తెలిపారు. లక్ష్మీ గణపతి హెూమానికి గురు స్వాములు, అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. అయ్యప్ప స్వాములకు కంబాల శ్రీనివాసరావు ఉదయం పూట వడీ ఏర్పాటు చేసారు. అనంతరం మధ్యాహ్నం పలు రకాల వంటకాలతో ఘనంగా బిక్ష ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పలనాటి ఉత్సవాల తేదీలను ప్రకటించిన పిఠాధిపతి తరుణ్ చెన్నకేశవ అయ్యవారు

### నవంబర్ 19 నుంచి 23 వరకు కారంపూడి పల్నాటి ఉత్సవాలు



క్రైం కౌంటర్ కారంపూడి రిపోర్టర్ దివాకర్ పలనాటి వీరుల కొణతల మహెూత్సవములు ఈ నెలలో ప్రారంభం అవుతాయి అని కారంపూడి పల్నాటి వీరచారపీఠం పిఠాధిపతి పిడుగు. తరుణ్ చెన్నకేశవ అయ్యవారు శనివారం తెలిపారు. కార్తీక అమవాస్య రోజున కారంపూడి వీర్లగుడి ప్రాంగణంలో వీరుల మహెూత్సవాలు ప్రారంభం అవుతాయని ఈ ఉత్సవాలు 5 రోజుల పాటు జరుగుతాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా 5 రోజులు జరుగు ఉత్సవాల తేదీలను అయన ప్రకటించారు.

నవంబర్ 19 బుధవారం రాచగావు

నవంబర్ 20 గురువారం రాయబారం

నవంబర్ 21 శుక్రవారం మందపోరు

నవంబర్ 22 శనివారం కోడిపోరు

నవంబర్ 23 ఆదివారం కల్లిపాడు పేర్లతో ఉత్సవాలు జరుగుతాయి అని పిఠాధిపతి తెలిపారు. ఈ సమావేశంలో పీఠం నిర్వాహకులు బొగ్గరం. విజయ్ కుమార్ కూడా పాల్గొన్నారు.



# సినిమా



## లైఫ్ ఎవరికీ సాఫీగా ఉండదు అంటూ

యాంకర్ సుమ.. ప్రత్యేకంగా పరిచయం అవసరం లేని పేరు. తన వాక్చాతుర్యంతో బుల్లితెర ప్రేక్షకులను ఆకట్టుకోవడమే కాకుండా.. రియాల్టీ షోస్ చేస్తూ టాప్ యాంకర్?గా కొనసాగుతుంది. యాంకర్ గానే కాదు సినిమాల్లోనూ నటిస్తూ మెప్పిస్తున్నారు సుమ. సుమ ఆమె భర్త రాజీవ్ కనకాల ఎంతో అన్యోన్యంగా ఉంటారో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కరోనా సమయంలో ఈ ఇద్దరి బంధంపై రూమర్స్ వచ్చాయి.. సుమ , రాజీవ్ విడిపోతున్నారంటూ.. వేర్వేరు ఇళ్లలో ఉంటున్నారని గాసిప్స్ వచ్చాయి. దీని పై గతంలోనే సుమ క్లారిటీ ఇచ్చారు. తాజాగా మరోసారి సుమ విడాకులు అంటూ వస్తున్న వార్తల పై స్పందించారు. తాజాగా ఓ పాడ్ క్యాస్ట్ లో పాల్గొన్న సుమ ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. తన జీవితంలో జరిగిన ఎన్నో సంఘటనల గురించి సుమ మాట్లాడారు.సుమ మాట్లాడుతూ.. తనకు వచ్చే కలలు నిజం అవుతాయని తెలిపారు. నాకు వచ్చే కలలు నిజం అవుతాయి.. ఒకసారి మేం గుడికి వెళ్లినట్లు కల వచ్చింది. ఆతర్వాతి రోజు అనుకోకుండా అదే గుడికి వెళ్లాం.. ఆ తర్వాత విమానం కూలినట్లు కల వచ్చింది. ఆ కల నిజం అవుతుందేమోనని చాలా రోజులు విమానం ఎక్కాలంటే భయపడిపోయాను అని తెలిపింది సుమ. ఒకసారి రాజీవ్‌కు షూటింగ్‌లో యాక్సిడెంట్ అయ్యిందని. ఆ ప్రమాదంలో తన కాలు విరిగినట్లు కల వచ్చింది. అప్పట్లో ఫోన్‌లు లేవు.. ల్యాండ్‌లైన్‌లో మాట్లాడాలి. రాజీవ్ ఆ టైంలో తలకోనలో ఒక సినిమా షూటింగ్‌లో ఉన్నాడు. ఒక రోజంతా రాజీవ్ తో మాట్లాడటం కుదరలేదు.. నాకు భయం వేసింది. తర్వాత ఫోన్ చేసినప్పుడు 'నువ్వు బానే ఉన్నావా?' అని అడిగితే.. 'ఎందుకు అలా అడుగుతున్నావు?' అన్నాడు. నాకు ఇలా ఓ కల వచ్చింది అని చెబితే.. 'నిజంగానే నాకు కాలు విరిగింది. షూటింగ్‌లో నేను డ్రైవ్ చేస్తున్న కారు చెట్టుని ఢీకొట్టింది. నా కాలు విరిగింది అని చెప్పాడు. దాంతో నేను అక్కడికి వెళ్లి రాజీవ్ ను హాస్పటల్ లో చేర్పించా.. అని చెప్పారు సుమ.

అలాగే విడాకుల రూమర్స్ పై కూడా సుమ మాట్లాడారు.. మా పెళ్లి జరిగి 25 సంవత్సరాలు అవుతోంది. ఒక రిలేషన్ లో ఎన్నో అప్ అండ్ డౌన్స్ ఉంటాయి. రాజీవ్ కెరీర్, నా కెరీర్, పిల్లలు, పేరెంట్స్.. ఇలా అందరిని చూసుకుంటాను. మరో వైపు నా కెరీర్ ను కూడా బ్యాలెన్స్ చేసుకోవాలి. ఇలాంటి సమయంలో ఏదో ఒక విషయం పై మనస్పర్థలు రావడం సహజం. లైఫ్ ఎవరికీ సాఫీగా ఉండదు. ఇది ఒక రోలర్‌కోస్టర్ లాంటిది. ఒక టైంలో నేను రాజీవ్‌తో ఉండడం లేదని, విడాకులు తీసుకున్నానని కూడా రాసేశారు. మేమిద్దరం కలిసి రీల్స్ చేస్తూ వీడియోలు పోస్ట్ చేసినా కూడా 'ఏంటి మీరు ఇంకా కలిసే ఉన్నారా?, విడిపోలేదా?' అని కామెంట్స్ పెట్టారు. వాటిని ఇప్పుడు పట్టించుకోవట్లేదు అంటూ చెప్పుకొచ్చారు సుమ. ఈ కామెంట్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి.





## ఈ ప్రాబ్లమ్స్‌ని కోరి తెచ్చుకున్నట్లే..

తేనె ఆరోగ్యానికి ఒక వరం లాంటిది. తేనె శరీరానికి చాలా ప్రయోజనకరమైన ఆహారం. ఆయుర్వేదంలో తేనెను ఔషధంగా ఉపయోగిస్తారు. యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉండటం వల్ల, తేనె మన శరీరాలను ఇన్ఫెక్షన్ల నుండి రక్షించడంలో సహాయపడుతుంది. ఊబకాయాన్ని తగ్గించడం నుండి గొంతు నొప్పిని నయం చేయడం వరకు ప్రతిదానికీ దీనిని విస్తృతంగా ఉపయోగిస్తారు. తేనెలో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు, ఎంజైమ్‌లు, అమైనో ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. ఇది అనేక పోషకాలను కూడా కలిగి ఉంటుంది. కానీ, ఈ సహజ పదార్థం అయిన తేనెను కూడా అతిగా తీసుకోవడం శరీరానికి మేలు కంటే ముప్పే ఎక్కువగా ఉంటుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.తేనెను ఎక్కువగా తీసుకోవడం వల్ల బరువు పెరిగే అవకాశాలు పెరుగుతాయి. ఎందుకంటే తేనెలో ఉండే చక్కెర, కార్బోహైడ్రేట్లు శరీరంలో కేలరీలను పెంచుతాయి. ఇది బరువు పెరగడానికి దారితీస్తుంది.

తేనె వేడెక్కించే ప్రభావాన్ని కలిగి ఉంటుంది. ప్రతిదానిలోనూ చక్కెరకు బదులుగా తేనెను ఉపయోగించడం వల్ల మీ జీర్ణక్రియ దెబ్బతింటుంది. మీ జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. కడుపు నొప్పికి దారితీస్తుంది. మలబద్ధకం, ఉబ్బరం పెరుగుతుంది.మీరు తేనెను క్రమం తప్పకుండా తీసుకుంటుంటే, అది మీ రక్తంలో చక్కెర స్థాయిని పెంచుతుంది. డయాబెటిస్ ప్రమాదాన్ని పెంచుతుంది.

తేనెను ఎక్కువగా తీసుకోవడం వల్ల మీ నోటి ఆరోగ్యానికి హాని కలుగుతుంది. తేనె మీ దంతాలకు అంటుకుంటుంది. దీని వలన దంతాల నొప్పులు, చిగుళ్ళు వాపు, పుండ్లు ఏర్పడతాయి. తేనెను తీసుకునే ముందు ఎల్లప్పుడూ మీ దంతాలను బ్రష్ చేసుకోండి.

సెలెరీలోని యాంటీఆక్సిడెంట్లు రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. అయితే దీనిని అధికంగా తీసుకోవడం వల్ల రక్తపోటు ప్రమాదం పెరుగుతుంది. ఇది వాంతులు, విరేచనాలు, ఉబ్బరం వంటి అలెర్జీ ప్రతిచర్యలకు కూడా కారణమవుతుంది.



## లైట్ తీసుకున్నారో మీ బాడి షెడ్డుకే!

మెంతులు ఆరోగ్యానికి ఒక వరం. వీటిని శతాబ్దాలుగా ఇంటి చిట్కాలలో ఉపయోగిస్తున్నారు. ఇవి జీర్ణక్రియను మెరుగుపరచడానికి, రక్తంలో చక్కెరను నియంత్రించడానికి, మంటను తగ్గించడానికి సహాయపడతాయి. అందుకే చాలా మంది దీనిని తమ దినచర్యలో భాగంగా చేసుకున్నారు. కానీ మెంతి నీరు అందరికీ ప్రయోజనకరం కాదని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇది కొన్ని వ్యాధులతో బాధపడేవారికి హానికరం కావచ్చుని చెబుతున్నారు. అది తెలుసుకోకుండా వారు మొంతు నీరు తాగడం ప్రారంభిస్తే, అది మీ ఆరోగ్యానికి హాని కలిగించవచ్చు.గర్భిణీ స్త్రీలు

గర్భధారణ ప్రారంభ లేదా మధ్య నెలల్లో మెంతి నీరు తాగడం ప్రమాదకరం. మెంతి నీటిని ఎక్కువగా తాగడం వల్ల అకాల ప్రసవం లేదా గర్భస్రావం అయ్యే ప్రమాదం పెరుగుతుంది. ఇది గ్యాస్, వికారం లేదా కడుపు నొప్పికి కూడా కారణమవుతుంది. అందువల్ల, గర్భిణీ స్త్రీలు దీనిని తాగకుండా ఉండాలి.

థైరాయిడ్ రోగులు

కొన్ని అధ్యయనాల ప్రకారం, మెంతులలోని సమ్మేళనాలు థైరాయిడ్ హార్మోన్ పనితీరుకు ఆటంకం కలిగిస్తాయి. ఇది థైరాయిడ్ పనితీరుకు అవసరమైన అయోడిన్, శోషణను కూడా ప్రభావితం చేస్తుంది. కాబట్టి, థైరాయిడ్ రోగులు మెంతి నీటిని త్రాగే ముందు వైద్యుడిని సంప్రదించాలి.

కడుపు సమస్యలు ఉన్న వ్యక్తులు

మెంతుల్లో ఫైబర్, సాపోనిన్లు అధికంగా ఉంటాయి. ఇది కొంతమందిలో గ్యాస్, ఉబ్బరం, విరేచనాలు లేదా తిమ్మిరికి కారణమవుతుంది, ముఖ్యంగా ఖాళీ కడుపుతో తీసుకుంటే. మీకు %×దీూ% (ఇరిటబుల్ బవెల్ సిండ్రోమ్), ఆమ్లత్వం లేదా జీర్ణ సమస్యలు ఉంటే, మెంతి నీటిని నివారించండి లేదా చాలా తక్కువ పరిమాణంలో తీసుకోండి.

## క్లారిటీ ఇచ్చిన కెప్టెన్ సూర్యకుమార్

భారత యువ క్రికెటర్ సంజు శాంసన్ టీ20 జట్టుకు దూరం కానున్నాడా అనే ప్రశ్న పెద్ద చర్చకు దారితీస్తోంది. ఆస్ట్రేలియాపై జరుగుతున్న టీ20 సిరీస్‌లో మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్ అంచనా వేసినట్లుగానే సంజు శాంసన్‌కు చివరి రెండు మ్యాచ్‌లలో (నాలుగో, ఐదో టీ20) అవకాశం దక్కలేదు. మూడో టీ20లో కేవలం 2 పరుగులకే అవుట్ అయిన తర్వాత, శాంసన్‌ను పక్కన పెట్టడంపై ఊహాగానాలు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ బ్యాటింగ్ లైనప్‌పై చేసిన కీలక వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి.మాజీ భారత క్రికెటర్ మహ్మద్ కైఫ్ అంచనా వేసినట్లుగా, సంజు శాంసన్‌కు ఆస్ట్రేలియాతో జరిగిన చివరి రెండు టీ20 మ్యాచ్‌లలో తుది జట్టులో అవకాశం దక్కలేదు. మెల్‌బోర్న్‌లో జరిగిన మూడో టీ20 మ్యాచ్‌లో సంజు శాంసన్‌కు నంబర్-3 స్థానంలో అవకాశం ఇవ్వగా, అతను కేవలం 2 పరుగులు మాత్రమే చేసి అవుటయ్యాడు. ఈ వైఫల్యం తర్వాత నుంచే సంజును జట్టు నుంచి తప్పిస్తారనే ఊహాగానాలు మొదలయ్యాయి.

సంజు శాంసన్ గతంలో ఓపెనర్‌గా చాలా బాగా ఆడాడు. బంగ్లాదేశ్‌పై సిరీస్ నుంచి ఓపెనింగ్ చేస్తున్న అతను 12 ఇన్నింగ్స్‌లలో 3 సెంచరీలతో సహా 417 పరుగులు చేశాడు. కానీ, శుభ్‌మన్ గిల్ జట్టులోకి తిరిగి రావడంతో అతని బ్యాటింగ్ స్థానం తరచుగా మారుతూ వచ్చింది. ఆసియా కప్‌లో ఓమన్‌పై నంబర్-3లో 56 పరుగులు చేసినా ఆ తర్వాత తన ఫామ్ సరిగా లేదు.బ్రిస్బేన్‌లో జరిగిన ఐదో టీ20 మ్యాచ్ టాస్ సమయంలో భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ జట్టు బ్యాటింగ్ లైనప్ గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. "ఈ పిచ్ 200 పరుగుల కోసం కాదని ఆటగాళ్లంతా అర్థం చేసుకోవాలి. గత మ్యాచ్‌లో మా ప్రదర్శన బాగుంది. ద్వైపాక్షిక సిరీస్‌ను గెలవడం



ఎప్పుడూ మంచి అనుభూతిని ఇస్తుంది. మేము ఎల్లప్పుడూ మంచి కాంబినేషన్‌తో ముందుకు వెళ్లాలని కోరుకుంటాము. ఇది ఒక ఫార్మాట్. ఇందులో ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్‌లు మినహా మిగిలిన ఆటగాళ్లందరూ తమ బ్యాటింగ్ స్థానంలో ఫ్లెక్సిబిలిటీ చూపించాల్సి ఉంటుంది" అని స్పష్టం చేశారు.

సూర్యకుమార్ యాదవ్ చేసిన ఈ ఫ్లెక్సిబిలిటీ వ్యాఖ్యలు సంజు శాంసన్‌ను పరోక్షంగా ఉద్దేశించినవే అని విశ్లేషకులు భావిస్తున్నారు. టెస్ట్, వన్డే జట్లలో చాలా కాలంగా చోటు దక్కని సంజు శాంసన్‌కు టీ20 జట్టు నుంచి కూడా ఉద్వాసన పలికితే, అది అతని అంతర్జాతీయ క్రికెట్ కెరీర్‌కు దాదాపు ముగింపు కావచ్చునని క్రీడా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## సెంచరీతో మోత మోగించిన డీజే.

భారత్ ఏ, సౌతాఫ్రికా ఏ జట్ల మధ్య బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో జరుగుతున్న రెండో అనధికారిక టెస్ట్ మ్యాచ్‌లో యువ వికెట్ కీపర్-బ్యాట్స్‌మెన్ ధ్రువ్ జురెల్ సంచలనం సృష్టించాడు. ఈ ఒక్క మ్యాచ్‌లోనే అతను ఏకంగా రెండు సెంచరీలు చేసి, టీమిండియా మేనేజ్‌మెంట్ దృష్టిని ఆకర్షించాడు. జట్టు కష్టాల్లో ఉన్న ప్రతిసారీ అద్భుత ప్రదర్శన చేసిన ధ్రువ్ జురెల్, రాబోయే సౌతాఫ్రికా టెస్ట్ సిరీస్‌కు సెలక్ట్ చేసే విషయంలో తన వాదనను బలంగా వినిపించడమే కాక టీమ్‌లోని కొన్ని స్థానాలకు పెద్ద ముప్పుగా మారాడు.భారత ఏ జట్టు వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ ధ్రువ్ జురెల్.. సౌతాఫ్రికా ఏ జట్టుతో జరుగుతున్న రెండో అనధికారిక టెస్ట్ మ్యాచ్‌లో అద్భుతంగా రాణించాడు. జట్టు 126 పరుగులకే 7 వికెట్లు కోల్పోయి కష్టాల్లో ఉన్న సమయంలో ధ్రువ్ జురెల్ 175 బంతులు ఎదుర్కొని నాటౌట్‌గా 132 పరుగులు చేశాడు. ఈ ఇన్నింగ్స్ కారణంగానే భారత్ ఏ జట్టు 255 పరుగుల గౌరవప్రదమైన స్కోరును చేరుకోగలిగింది.తొలి ఇన్నింగ్స్‌లో ఫామ్‌ను కొనసాగిస్తూ రెండో ఇన్నింగ్స్‌లో కూడా జురెల్ సెంచరీ నమోదు చేశాడు. ఈసారి కూడా భారత్ 104 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి, రిషబ్ పంత్ గాయం కారణంగా రిటైర్డ్ హర్ట్ అయిన తర్వాత ధ్రువ్ జురెల్ క్రీజులోకి వచ్చాడు. ఈ ఇన్నింగ్స్‌లో అతను 159 బంతులను ఎదుర్కొని 12 ఫోర్ల సాయంతో సెంచరీని పూర్తి చేశాడు. ఈ క్రమంలో హర్ష్ దూబేతో కలిసి ఆరో వికెట్‌కు 184 పరుగుల భారీ భాగస్వామ్యం నెలకొల్పి, భారత్ స్కోరును 300 మార్కు దాటించాడు.సౌతాఫ్రికా టెస్ట్ సిరీస్‌కు ఎంపిక కావడానికి ముందు ధ్రువ్ జురెల్ ఆడిన ఈ రెండు కీలకమైన ఇన్నింగ్స్‌లు, జట్టులో అతని స్థానం గురించి చర్చకు దారితీశాయి. టెస్ట్ సిరీస్‌కు వికెట్ కీపర్‌గా రిషబ్ పంత్ మొదటి ప్రాధాన్యతగా ఉండడం దాదాపు ఖాయం. కానీ, అతని తాజా గాయం సమస్యలను సృష్టించే అవకాశం ఉంది.ధ్రువ్ జురెల్ ఇప్పుడు ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి స్థానానికి పెద్ద ముప్పుగా మారాడు. గత సిరీస్‌లలో నితీష్ రెడ్డిని బౌలర్‌గా పెద్దగా ఉపయోగించలేదు. బ్యాటింగ్‌లో ధ్రువ్ జురెల్ చూపించిన ఈ అద్భుత ఫామ్‌ను పరిగణలోకి తీసుకుంటే, మెరుగైన బ్యాటింగ్ సామర్థ్యం ఉన్న ధ్రువ్ జురెల్‌ను జట్టులోకి తీసుకునేందుకు టీమ్ మేనేజ్‌మెంట్ మొగ్గు చూపవచ్చు.జురెల్ బ్యాటింగ్ మాత్రమే కాదు, వికెట్ కీపర్‌గా కూడా జట్టుకు ఉపయోగకరమే. జట్టు కష్టాల్లో ఉన్నప్పుడల్లా బాధ్యతాయుతమైన బ్యాటింగ్ చేయగలనని అతను నిరూపించుకోవడంతో సౌతాఫ్రికా పర్యటనలో అతని పాత్ర కీలకం అయ్యే అవకాశం ఉంది. ఈ ప్రదర్శన అతన్ని టెస్ట్ సిరీస్ స్క్వాడ్‌లో చోటు దక్కించుకోవడంలో సహాయపడుతుంది.



Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.